www.aksharadarbar.com
గురువారం 11, ఏప్రిల్ 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :61 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

రైతులకు నష్టం కలిగిస్తే చర్యలు

సీఎం రేవంత్ రెడ్డి
అడిషనల్ కలెక్టర్ కు అభినందనలు

03

సీబీఐ అదుపులో కవిత

03

- సుమారు 35 లక్షల టన్నుల ధాన్యం టెండర్లను దక్కించుకున్న నాలుగు సంస్థలు
- రైస్ మిల్లుల నుంచి ధాన్యం తరలింపునకు మూడు నెలల గడువు
- ఇప్పటికే సగానికిపైగా ముగిసిన గడువు
- ప్రారంభ దశలోనే ధాన్యం లిఫ్ట్
- లిఫ్ట్ చేయకుండా మిల్లర్ల నుంచి కమీషన్ పొందడానికి సంస్థలు ఆసక్తి
- మధ్యవర్తిత్వం వహిస్తున్న వరంగల్ వ్యాపారమూర్తి

02

సీఎంఆర్ ధాన్యం అమ్మకానికి సర్కార్ టెండర్లు

లిఫ్ట్‌కు నై కమీషన్‌కు సై

రాష్ట్రంలోని పలు రైస్ మిల్లుల్లో నిలువ ఉన్న 2022- 23 యాసంగి సీజన్ సీఎంఆర్ ధాన్యం తరలింపు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థలు ధాన్యాన్ని లిఫ్ట్ చేయడం లేదు. సుమారు 35 లక్షల టన్నుల సీఎంఆర్ ధాన్యాన్ని లిఫ్ట్ చేయడానికి ప్రభుత్వం ఇచ్చిన గడువు ఇప్పటికే సగం ముగిసినా కాంట్రాక్టు సంస్థలు రైస్ మిల్లుల నుంచి ధాన్యం తరలింపు ఆరంభ దశలోనే ఉంది. ఇప్పటికీ కొన్ని జిల్లాల్లో రైస్ మిల్లుల నుంచి ధాన్యం లిఫ్ట్ చేయడం ఇంకా మొదలే కాలేదు. రైస్ మిల్లుల నుంచి లిఫ్ట్ చేయాల్సిన ధాన్యాన్ని తరలించకుండా సదరు రైస్ మిల్లుల నిర్వాహకుల నుంచి కమిషన్ పొందాలనే ఆసక్తితో కాంట్రాక్టు సంస్థలు ఉన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో కమీషన్ ఖరారు కోసం రైస్ మిల్లర్లకు, కాంట్రాక్టు సంస్థలకు మధ్య కొద్ది రోజుల నుంచి చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ చర్చల్లో ఇరువర్గాల మధ్య వరంగల్ కు చెందిన వ్యాపార మూర్తి మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు తెలిసింది. చర్చలు ఫలించగానే రైస్ మిల్లర్ల నుంచి కమీషన్ డబ్బు పుచ్చుకొని ధాన్యాన్ని లిఫ్ట్ చేయకుండా లిఫ్ట్ చేసినట్లు ప్రభుత్వానికి లెక్కల నివేదికను సమర్పించే ప్రయత్నాల్లో కాంట్రాక్టు సంస్థలు ఉన్నట్లు సమాచారం. కమీషన్ విషయంలో చర్చలు ఫలించకుంటే అవసరమైతే ప్రభుత్వం నుంచి ధాన్యం లిఫ్ట్ కు అదనంగా మరో మూడు నెలల గడువును కోరాలనే ఆలోచనలో ఈ సంస్థలు ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్లు మొదలైన నేపథ్యంలో రైస్ మిల్లుల్లోని 2022- 23 యాసంగి సీఎంఆర్ ధాన్యం తరలింపు అంశంపై రైస్ ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చ నడుస్తోంది.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

అక్రమ వడ్డీ వ్యాపారంపై పోలీసుల కొరడా

సోదాలు చేస్తున్న పోలీసులు

- ఫైనాన్స్ స్థావరాలపై దాడి
- 12 మందిపై కేసులు నమోదు
- రూ.3,71,240 నగదు, పలు డాక్యుమెంట్లు స్వాధీనం

03

ఘనంగా రంజాన్

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముస్లింల ప్రార్థనలు
- భక్తిశ్రద్ధలతో వేడుకలు
- ప్రార్థనలో పాల్గొన్న మంత్రి సురేఖ, నాయిని, సిరిసిల్ల, కావ్య

04

ప్రార్థనలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ